
https://vijayamdaily.com
# విజయం
పేజీలు : 08
అక్షర సమరానికి నాంది..
ఖమ్మం
భద్రాద్రి
కొత్తగూడెం
శుక్రవారం / మార్చి 10 / 2023
https://vijayamdaily.com



## గాంధీ వారసులమంటూనే
# అవినీతి



- ఉపముఖ్యమంత్రి రాజీనామా చేశారు..ముఖ్యమంత్రి ఎప్పుడు చేస్తారు..?
- లిక్కర్ స్కామ్‌లో కవితకు.. రాష్ట్ర ప్రజలకు ఏం సంబంధం
- ప్రజలను రెచ్చగొట్టేప్రయత్నం జరుగుతోంది
- ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు పాదయాత్ర చేస్తా
- త్వరలోనే షెడ్యూల్ ప్రకటన వస్తుంది
- విలేకర్ల సమావేశంలో సీఎల్పీ నేత భట్టి విక్రమార్క

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
ఢిల్లీలో జరిగిన లిక్కర్ స్కామ్ కొన్ని రాష్ట్ర ప్రభుత్వాలను అతలాకుతలం చేస్తున్నదని, గాంధీ వారసులుగా టోపీలు పెట్టుకొని అవినీతిని ఊడ్చివేస్తామని అధికారంలోకి వచ్చిన కేజ్రీవాల్ సర్కార్ ఇప్పుడు లిక్కర్ స్కాముకు పాల్పడి దేశానికి మాయని మచ్చ తెచ్చారని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క ఆరోపించారు. హైదరాబాద్ లోని తన క్యాంఫ్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడారు. అన్నాహజారే పక్కన కూర్చొని అపరగాంధేయ వాదిగా ప్రచారం చేసుకుని అవినీతిపై ఉద్యమం చేస్తామంటూ అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి కేజ్రీవాల్ ప్రభుత్వం లిక్కర్ స్కాంకు పాల్పడినారని దర్యాప్తు సంస్థలు చెబుతుంటే ఇప్పుడు వారిని ఏమి అనాలో అర్థం కావడం లేదన్నారు.

2లో..



## కల్లూరులో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే
### - హాజరైన కలెక్టర్

కల్లూరు/సత్తుపల్లి,మార్చి,09(విజయం న్యూస్)
రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ నిధులతో కల్లూరు మేజర్ గ్రామపంచాయితీలో చేపట్టనున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ క్షేత్రస్థాయి పరిశీలన చేశారు. కల్లూరు మేజర్ గ్రామపంచాయితీకి మంజూరైన 10 కోట్ల రూపాయలతో చేపట్టనున్న అభివృద్ధి పనుల వివరాల ప్రతిపాదనలను గురువారం సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్యతో కలిసి పరిశీలించారు. కల్లూరు మండల కేంద్రంలో వెజ్ అండ్ నాన్%--%వెజ్ మార్కెట్ ఏర్పాటు, పార్క్, ఓపెన్ జిమ్, సి.సి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, డ్రైనేజి, గ్రంధాలయం ఏర్పాటు అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉందని శాసనసభ్యులు కలెక్టర్‌కు వివరించారు.



## అంకమ్మకు ఎమ్మెల్యే పూజలు
### - ఎద్దుల పోటీలను ప్రారంభించి, కబడ్డి ఆట ఆడిన కందాళ

(నేలకొండపల్లి విజయం న్యూస్)
నేలకొండపల్లి మండలంలోని చెరువుమాదారం గ్రామంలో శ్రీ అంకమ్మ తల్లి జాతర సందర్భంగా అంకమ్మదేవతకు పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రత్యేక పూజలు చేశారు. జాతరకు ముఖ్యఅతిథిగా హాజరైన పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డికి స్థానిక నాయకులు, మండల బీఆర్ఎస్ పార్టీ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం ఆయన దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అలాగే జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన ఎద్దుల పోటీలను, కబడ్డి పోటీలను ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి ప్రారంభించారు.

## మున్నేరుపై తెగల వంతెనకు
# గ్రీన్ సిగ్నల్

- ఈపీసీ టెండర్ కోసం జీవో జారీ చేసిన ప్రభుత్వం
- ఖమ్మం ప్రజల తరుపున సిఎం కేసీఆర్ కి కృతజ్ఞతలు తెలిపిన మంత్రి పువ్వాడ

(ఖమ్మం ప్రతినిధి-విజయం న్యూస్)
ఖమ్మం మున్నేరు పై తీగల వంతెనకు తెలంగాణ ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.. ఈ మేరకు జీవో జారీ చేసింది.. హైదరాబాద్ తరువాత అంతటి వేగంగా అభివృద్ధి చెందుతున్న నగర సిగలో మరో మణిహారం అయిన మున్నేరుపై తీగల వంతెన నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వం జీవో ను విడుదల చేసింది. ఖమ్మం మున్నేరుపై రూ.180 కోట్లతో నిర్మించనున్న తీగల వంతెన కు సంబందించి రాష్ట్ర ప్రభుత్వం ఈపీసీ టెండర్ ను ఖరారు చేస్తూ జీఓ నెం.90 ను జారీ చేసింది.



2లో..

# కంటి వెలుగు కేంద్రాన్ని ప్రారంభించిన "ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్"

**తిరుమలాయపాలెం, మార్చి 9 (విజయం న్యూస్)**



తిరుమలాయపాలెం మండల పరిధిలోని పైనంపల్లి గ్రామపంచాయతీలో మండల వైద్యశాఖ అధికారుల అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కంటి వెలుగు కేంద్రాన్ని ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్ ప్రారంభించారు ఈ సందర్భంగా మంగీలాల్ నాయక్ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో సామాన్య ప్రజలకు ఎలాంటి ఖర్చులు లేకుండా ప్రభుత్వమే సామాన్య ప్రజలకు కంటి వైద్య పరీక్షలు నిర్వహించి సంభందించిన సామాగ్రిని కంటి వెలుగు కార్యక్రమాల ద్వారా అందించడం జరుగుతుందని, మండల పరిధిలోని మారుమూల అన్ని గ్రామ పంచాయతీలలో కంటి వెలుగు కార్యక్రమాన్ని సద్వినియోగంగా విజయవంతం చేయడం జరిగిందని, కంటి వెలుగు కేంద్రాలలో అర్హులైన వారికి కంటీ పరీక్షలు నిర్వహించి కళ్లద్దాలు, సంబంధిత మందులను ఉచితం తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం సహకారంతో అందజేయడం జరిగిందని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సామాన్య ప్రజలకు సంక్షేమ పథకాలు అందించడంలో దేశంలోనే అన్ని రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని, మండల పరిధిలోని అన్ని గ్రామ పంచాయతీల్లో విజయవంతం చేసిన వైద్య శాఖ అధికారులకు గ్రామపంచాయతీ సిబ్బంది లకు ,ఆశ కార్యకర్తలకు, అంగనవాడి కార్యకర్తలకు అభినందనలు తెలిపారు ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సర్పంచ్ శ్రీనివాస్, ఎంపీటీసీ సభ్యులు ధరవాత్ శంకర్, బిఆర్ఎస్ నాయకులు సామ వెంకటరెడ్డి,తీగల మేగనాథరావు,మాజీ సర్పంచ్ ధరావత్ లక్ష్మణ్, గ్రామపంచాయతీ కార్యదర్శి భద్రమ్మ, అశ కార్యకర్తలు,అంగన్వాడీ కార్యకర్తలు,పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఎమ్మెల్సీ అభ్యర్థులను సన్మానించిన మంత్రి పువ్వాడ

**(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)**

ఎమ్మెల్యే కోటాలో ఎంపిక చేసిన ఎమ్మెల్సీ స్థానాల కోసం ఇవాళ అసెంబ్లీ లో నామినేషన్ దాఖలు చేసిన బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థులను రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ ఘనంగా సన్మానించి అభినందించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ ఎమ్మెల్సీ స్థానాలకు నవీన్ కుమార్, దేశపతి శ్రీనివాస్, చల్లా వెంకట్రామిరెడ్డి లను ప్రకటించారు. వారు గురువారం నామినేషన్ దాఖలు చేశారు. కాగా ఈ కార్యక్రమానికి హాజరైన రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ వారందర్ని శాలువాతో సత్కరించింది అభినందనలు తెలియజేశారు.



## మున్నేరుపై తెగల వంతెనకు గ్రీన్ సిగ్నల్

మొదటి పేజీ తరువాయి..

ఇందుకు గాను ఆయా టెండర్ ను అప్రూవ్ చేయడానికి ప్రభుత్వం ఒక కమిటీని నియమించింది. కన్వీనర్ గా పి రవీందర్ రెడ్డి ఈఎన్సీ(ఆర్అండ్బీ), కో కన్వీనర్ గా గణపతి రెడ్డి ఈఎన్సీ (ఆర్బీ), సభ్యులు గా పీ. సతీష్ సీఈ (ఆర్బీ), పీ. మధుసుధన్ రెడ్డి సీఈ (ఆర్బీ) లను నియమించింది. మొత్తం 420 మీటర్ల పొడవైన ఈ బిడ్జి నిర్మాణంలో 300మీటర్ల తీగల వంతెన ఉంటుందని, హైదరాబాద్‌లోని దుర్గంచెరువు తీగల వంతెన నమూనాలో ఈ బ్రిడ్జి నిర్మాణం జరగబోతుందని మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ గారు పేర్కొన్నారు. హైదరాబాద్ దుర్గంచెరువుపై నిర్మించిన హైలెవల్ తీగల వంతెన తరహాలో ఖమ్మం మున్నేటిపైనా కొత్త వంతెన నిర్మాణ పనులు టెండర్ ప్రక్రియ పూర్తి అవగానే ఆయా పనులు ప్రారంభం కానున్నాయని అన్నారు. నిర్మాణ పనులకు గాను ఆయా టెండర్ కొరకు జీవోను జారీ చేయడం పట్ల ఖమ్మం ప్రజల తరుపున ముఖ్యమంత్రి కేసీఅర్‌కి మంత్రి పువ్వాడ కృతజ్ఞతలు తెలిపారు.

## కల్లూరులో అభివృద్ధి పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

మొదటి పేజీ తరువాయి..

అట్టి పనులకు సంబంధించిన ప్రతిపాదనలను వెంటనే సిద్దం చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. అనంతరం కల్లూరులో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు సంబంధించి సత్తుపల్లి శాసనసభ్యులు సమస్యను వివరించగా ప్రస్తుతం ఉన్న విగ్రాహాన్ని తీయించి కల్లూరు ప్రధాన సెంటర్‌లో డా?బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని త్వరిత గతిన ఏర్పాటు చేయాల్సిందిగా అధికారులను కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ వెంట డి.సి.ఎమ్.ఎస్. చైర్మన్ రాయల శేషగిరిరావు, కల్లూరు రెవిన్యూ డివిజనల్ అధికారి సూర్యనారాయణ, జిల్లా పంచాయతీ అధికారి అప్పారావు, పంచాయతీ రాజ్ ఎగ్జిక్యూటివ్ ఇంజినీర్ చంద్రమౌళిశ్వరరావు, మండల అభివృద్ధి అధికారి రవికుమార్, తహసీల్దార్ ప్రసాద్, ఎమ్.పి.పి. రఘు, జడ్.పి.టి.సి. అజయ్‌కుమార్, సర్పంచ్ లక్కినేని నీరజ, ఇతర అధికారులు, ప్రజాప్రతినిధులు తదితరులున్నారు.

## అంకమ్మకు ఎమ్మెల్యే పూజలు

మొదటి పేజీ తరువాయి..

అనంతరం స్వయంగా కబడ్డి ఆట కూతకు వెళ్లి పాయింట్ సాధించి క్రీడాకారులను ఉత్తేజపరిచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి మాట్లాడుతూ ప్రజలందర్ని చల్లగా ఉండే విధంగా అంకమ్మదేవత ఆశీర్వదించాలని కోరారు. ప్రజలందరు సుఖసంతోషాలతో జీవించాలని, పాడిపంటలు అద్భుతంగా పండాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ మరికంటి ధనలక్ష్మి, ఎంపీపీ పద్మా, మండల పార్టీ అధ్యక్షుడు ఉన్నం బ్రహ్మయ్య తదితరులు హాజరైయ్యారు.

# గాంధీ వారసులమంటూనే అవినీతి

మొదటి పేజీ తరువాయి..

దేశంలో ఇంత పెద్ద కుంభకోణం జరిగితే అవినీతికి వ్యతిరేకంగా సత్యాగ్రహం చేసిన అన్నా హజారే ఎక్కడ వున్నారని..? ప్రశ్నించారు. మద్యానికి వ్యతిరేకంగా పోరాడిన అన్నా హజారే తన ఆలోచనలు, సేవను కేజ్రీవాల్ కు దార పోశారని, ఢిల్లీలో జరిగిన లిక్కర్ కుంభకోణంపై అన్న హజారే బయటకు వచ్చి మాట్లాడాల్సిందేనని ఆరోపించారు. లిక్కర్ కుంభకోణంలో ఇరుక్కున్న ఢిల్లీ మంత్రి సిసోడియా పదవికీ రాజీనామా చేయడం ఆమోదించడం బాగానే ఉంది. కానీ లిక్కర్ పాలసీ నిర్ణయం రాష్ట్ర క్యాబినెట్ లో ఉన్న ముఖ్యమంత్రి తో పాటు మంత్రులందరి బాధ్యత లేదా..? వాళ్లేప్పుడు రాజీనామా చేస్తారని ప్రశ్నించారు. లిక్కర్ కుంభకోణంపై ఢిల్లీ ముఖ్యమంత్రి కేజ్రీవాల్ దేశ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. లిక్కర్ స్కాం అభియోగాలపై తెలంగాణ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత కు ఈడీ నోటీసులు ఇస్తే.. సమగ్ర విచారణకు సిద్ధమని వెళ్లాలి కానీ.. తెలంగాణ ప్రజలకు అవమానమని వ్యాఖ్యలు చేయడాన్ని ఖండించారు. లిక్కర్ స్కామ్ కు తెలంగాణ సమాజానికి సంబంధం ఏంటని ప్రశ్నించారు. తెలంగాణ ప్రజల ఆత్మగౌరవం, పౌరుషాన్ని మద్యం కుంభకోణానికి చిత్రీకరించడం ఏంటని మండిపడ్డారు. తెలంగాణ ప్రజల భావోద్వేగాలను రెచ్చగొట్టి రాజకీయ లబ్ధిపొందాలని చూస్తుంద్రని, తెలంగాణ సమాజం ఈ విషయాన్ని గమనించాలని కోరారు. లిక్కర్ స్కాములో ఉన్న ఎంత పెద్దవారినైనా వదలొద్దని డిమాండ్ చేశారు. ఎమ్మెల్సీ కవితకు ఇచ్చిన ఈడి నోటీసులు తెలంగాణ ప్రజలకు అవమానమని ఎవరైనా మాట్లాడితే తెలంగాణ సమాజం వారిని ప్రశ్నించాలని సూచించారు. ప్రతిపక్షాలను వేధించడానికి కేంద్ర ప్రభుత్వం ఐటీ సిబిఐ, ఈడీ లను వాడుతోందనడంతో సందేహం లేదని, కానీ లిక్కర్ స్కామ్ వేరు.., వేధింపులు వేరు. ఈ.డి వేధింపులకు ఈ స్కాంకు సంబంధం లేదన్నారు. ఢిల్లీలో లిక్కర్ పాలసీ మార్చారా? లేదా? అందులో భాగస్వాములుగా ఉన్నారా? లేదా? అన్నది దర్యాప్తు సంస్థలు చేసిన విచారణలో స్పష్టంగా కనిపిస్తున్నది కదా? అని విలేకరులు అడిగిన ప్రశ్నకు పై విధంగా సమాధానం ఇచ్చారని అన్నారు. నేషనల్ హెరాల్డ్ కేసులో సోనియా, రాహుల్ గాంధీలకు ఈ.డి నోటీసులు ఇచ్చారని, దేశ స్వాతంత్రం కోసం ఏర్పాటు చేసిన పేపర్ ను కాపాడుకోడానికి కాంగ్రెస్ పార్టీ నుంచి రుణం ఇచ్చి ఆదుకుంటే నోటీసులు ఇచ్చి వేధించారని ఆరోపించారు.

### ఈనెల 16 నుంచి పాదయాత్ర ప్రారంభం

ప్రజా సమస్యలను తెలుసుకునేందుకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రకు తోడుగా హత్ సే హత్ జోడో పాదయాత్రను ఆదిలాబాద్ నుండి ఖమ్మం వరకు నిర్వహిస్తున్నామని సీఎల్పీ నేత భట్టి విక్రమార్క తెలిపారు. ఈనెల 16 నుండి యాత్ర చేస్తాను. రూట్ మ్యాప్ ఇవ్వాళ రేపట్లో ఫైనల్ అవుతుందన్నారు. పాదయాత్ర ద్వారా ప్రజల్లోకి వెళ్తామని, ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాల పట్ల ప్రజలకు అవగాహన కల్పిస్తామని తెలిపారు. ప్రజలందరు హాజరై సక్సెస్ చేస్తారని, ప్రభుత్వంపై ప్రజల్లో వ్యతిరేకత ఉందని అన్నారు.

## కూసుమంచి ఎస్సీ సెల్ అధ్యక్షుడిగా కొండా శ్రీనివాస్ రావు నియామకం

**కూసుమంచి, మార్చి 9(విజయం న్యూస్):**



కూసుమంచి మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడిగా కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన కొండా శ్రీనివాస్ రావు ను నియమిస్తూ శుక్రవారం నియామక పత్రాన్ని జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య అందజేశారు. ఖమ్మం జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం సంజీవరెడ్డి భవన్ లో జరిగిన జిల్లా నాయకులు, కార్యకర్తల సమావేశంలో పలు అనుబంధ సంఘాల అధ్యక్షులను ప్రకటించారు. కూసుమంచి మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడి గా కొండా శ్రీనివాస్ రావు ను ఎంపిక చేసి ప్రకటించారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడిగా బాధ్యతలు చేపట్టిన కొండా శ్రీనివాస్ రావు పార్టీ బలోపేతం కోసం కష్టపడి పనిచేస్తారనే నమ్మకంతో ఆయనకు బాధ్యతలను ఇవ్వడం జరిగిందని అన్నారు. ఏఐసీసీ, పీసీసీ, సీఎల్పీ ఇచ్చే ఆదేశాలను పాటిస్తూ గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేయాలని సూచించారు. ఈ సందర్భంగ కొండా శ్రీనివాస్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ ఎస్సీ సెల్ మండలం అధ్యక్షుడిగా నాపై నమ్మకం ఉంచి నన్ను నియమించినందుకు సీఎల్పీ నేత భట్టి విక్రమార్క, పీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి, జిల్లా అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ కి, ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొడ్డు బొందయ్యకి, నాపై నమ్మకం ఉంచి నన్ను ప్రతిపాదించిన వారికి నా హృదయపూర్వక ధన్యవాదాలు.. పార్టీ కోసం కష్టపడి పనిచేస్తానని హామిఇస్తున్నాను. ఈ కార్యక్రమంలో హాజరైన రాయల నాగేశ్వరరావుకి, మహిళా కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షురాలు బానోతు వినోదకి ధన్యవాదాలు తెలియజేశారు.



## రాయల నాగేశ్వరరావుకి విప్లవ జోహార్లు

**తిరుమలాయపాలెం, మార్చి 9 (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండలం డిండిపోలు గ్రామంలో సిపిఐ ఎంఎల్ ప్రజాపంద నాయకులు పిండిప్రోలు గ్రామ సర్పంచ్ రాయల నాగేశ్వరరావు మరణం విప్లవజమానికి తీరని లోటని సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు కామ్రేడ్ కోలేటి నాగేశ్వరరావు అన్నారు పిండి ప్రోలు గ్రామంలో రాయల నాగేశ్వరావు భౌతిగాయానికి తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు అమరుడు కామ్రేడ్ రాయల వెంకట్ నారాయణ భవనంలో పూలమాలలు వేసి జోహార్లు అర్పించారు ఈ కార్యక్రమంలో బీరోలు మాజీ ఎంపీటీసీ సభ్యులు కొప్పుల చెన్న కృష్ణారెడ్డి, వంచర్ల సత్యనారాయణ రెడ్డి, సిపిఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ ఖమ్మం జిల్లా నాయకులు తిమ్మిడి హనుమంతరావు రాథోడ్ మచ్చు నాయక్, ఎన్నబోయిన శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.




## జల్లేపల్లి ఉన్నత పాఠశాలలో పరీక్ష ప్యాడ్ల పంపిణీ

**తిరుమలాయపాలెం, 9 మార్చి (విజయం న్యూస్)**

తిరుమలాయపాలెం మండలపరిధిలోని జల్లేపల్లి ఉన్నత పాఠశాలలో ఇంపాక్ట్ ఫౌండేషన్ శ్రీ బాలాజీ ఎస్టేట్స్ వారి ఆధ్వర్యంలో జల్లేపల్లి పాఠశాలలో చదువుతున్న విద్యార్థిని విద్యార్థులకు అవసరమైన పరీక్ష ప్యాడ్స్ ను శ్రీ బాలాజీ ఎస్టేట్స్ అధినేత వత్సవాయి రవి ఆధ్వర్యంలో జల్లేపల్లి వాస్తవ్యుడు,సీనియర్ మార్కెటింగ్ మేనేజర్ సందరబోయిన పవన్/ టీమ్ మెంబెర్స్ సంస్థ తరుపున గురువారం పిల్లలకు అందజేశారు అలాగే స్టడీ స్కిల్స్, టైమ్ మానేజ్మెంట్, గోల్స్, పరీక్ష ప్రేపరషన్ అండ్ మంచి మార్కులు సాధించుటకు, ఇంపాక్ట్ సభ్యులు ఎన్ వెనకటేశ్వర్లు, ఎం రవీందర్ పలు సూచనలు చేశారు జల్లేపల్లి ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కె కృష్ణయ్య మాట్లాడుతూ విద్యార్థుల నైపుణ్యాలు పెంచే ఇలాంటి కార్యక్రమాలు చేయడం అభినందించ దగిన విషయమని ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేయాలని ఆయన సందరబోయిన పవన్ ని కోరారు ఈ కార్యక్రమంలో మాచర్ల.వీరభద్రం, ఈడబోయిన సైదులు, పుల్లూరి పరమేశ్వరావు, అన్నేపర్తి అశోక్ మార్కెటింగ్ మిత్రులు, గ్రామపెద్దలు పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 14న ఆటో వర్కర్స్ యూనియన్ మండల మహాసభ..

### ఆటో కార్మికుల సమస్యల పరిష్కారంకోసం దశలవారీ ఉద్యమాలు..

### గ్రామీణ ప్రాంత ఆటో కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలి..

### ఆటో వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య...

**చంద్రుగొండ మార్చ్ 9(విజయం న్యూస్):**

ఈ నెల 14న ఏఐటీయూసీ అనుబంధ ఆటో వర్కర్స్ యూనియన్ మండల మహాసభ చంద్రుగొండ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు కంచర్ల జమలయ్య తెలిపారు. మండలంలోని వివిధ గ్రామాల్లో గురువారం మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ విస్తృతంగా ప్రచారం నిర్వహించారు. అద్దాల్లో జరిగిన సమావేశంలో జమలయ్య మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆటోలపై పెంచిన ఇన్సూరెన్స్ ప్రీమియం రాష్ట్ర ప్రభుత్వమే చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 33 జిల్లాల వ్యాప్తంగా మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్లకి ఐదు కోట్లు టార్గెట్ నిర్దేశించడంతో అధికారులు విచ్చలవిడిగా ఆటో కార్మికుల నుంచి అధిక మొత్తంలో ఫైన్లు విధించి కార్మికుల నడ్డి విరుస్తున్నారని ఆరోపించారు. కార్మికుల కష్టార్జితంతో అక్రమ పద్ధతిలో ప్రభుత్వ ఖజానా నింపే కుట్రలు జరుగుతున్నాయని విమర్శించారు. అదేవిధంగా ఈ చెలాన్ల పేరుతో పోలిసు శాఖవారు ఆటో కార్మికులను దోచుకుంటూ లూటీ చేస్తున్నారని అన్నారు. వెహికల్ ఇన్స్పెక్టర్ల టార్గెట్, పోలిసు ఈ చలాన్ల నుంచి రోజూ వారి ఆదాయంతో బ్రతుకు సాగిస్తున్న ఆటో కార్మికులకు మినహాయింపు ఇవ్వాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో పరిమితికి మించి ఆటో పర్మిట్లు ఇస్తున్నందున కిరాయిలు లేక మోటార్ కార్మికులు అనేక ఇబ్బందులు పడుతూ తమ కుటుంబాలను పోషించుకోలేక ఒకవైపు ఆటో డ్రైవర్ల పై ప్రైవేటు ఫైనాన్స్ సంస్థలు ఓడీల పేరుతో అధిక వడ్డీలు వసూలు చేస్తూ గుండాలచే ఆటోలను సీజ్ చేయించే ప్రైవేటు ఫైనాన్స్ పై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆటో కార్మికుల ఆదుకోవాలని ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా ఆటో విడిభాగాలు



రేట్లు తక్షణమే తగ్గించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా నాయకులు గార్లపాటి రామనాథం జడ శీను బొడ్డు కేశవరావు ఆటో వర్కర్స్ యూనియన్ జిల్లా సహాయ కార్యదర్శి కృష్ణ చంద్రుగొండ ఆటో యూనియన్ నాయకులు జైహింద్ రాధాకృష్ణ శాకీర్ షరీఫ్ సుధాకర్ అన్నమయ్య లక్ష్మీనారాయణ నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# 10 కోట్ల నిధుల కార్యచరణ పనులను పరిశీలించిన కలెక్టర్, ఎమ్మెల్యే

### - ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశం

### - పాత ప్రభుత్వ కార్యాలయాల భవనాలు పరిశీలన



**తల్లాడ మార్చి 09 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా తల్లాడలో ఖమ్మం జిల్లా కలెక్టర్ పీ వీ గౌతమ్ సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య తో కలిసి మండల కేంద్రంలో పర్యటించారు. తెలంగాణ ముఖ్యమంత్రి కెసిఆర్ ఇచ్చిన హామీ మేరకు తల్లాడ మేజర్ గ్రామపంచాయతీకి మంజూరైన పది కోట్ల రూపాయల నిధులు కార్యచరణ పై కలెక్టర్ మండల కేంద్రంలోని పలు ప్రభుత్వ కార్యాలయాలు పలు సమస్యలపై పర్యటించి కార్యాచరణ రూపొందించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. తల్లాడ మండల కేంద్రంలోని గ్రంథాలయం నిర్మాణం,వెజ్ నాన్ వెజ్ మార్కెట్లో ఏర్పాటు, ఇండోర్ స్టేడియం, వాలీబాల్ కోర్ట్ నిర్మాణం, వ్యాయామశాల, పలు గ్రామాల నుంచి ప్రభుత్వ కార్యాలకు పనిమీద వచ్చే ప్రజలకు ఉపయోగ నిమిత్తం సులభ కాంప్లెక్స్ నిర్మించాలని శాసనసభ్యులు సెంట్రల్ వెంకట వీరయ్య కలెక్టర్ కి తెలుపగా పార్టీ పనులకు సంబంధించిన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఆదేశించారు. అనంతరం ప్రస్తుతం మరమ్మతులు జరుగుతున్న ప్రభుత్వ ఆస్పటల్ గ్రామపంచాయతీ భవనాల పనులను పురోగతిని పరిశీలించారు. మండల కేంద్రంలోని కాకుండా మేజర్ పంచాయతీ పరిధిలోని పలు కాలనీలలో ఉన్న సమస్యలు పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దొడ్డ శ్రీనివాసరావు, ఎంపీడీవో రవీందర్ రెడ్డి, ఎమ్మార్వో శ్రీలత, ఎస్సై సురేష్, మండల అధికారులు వివిధ గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## కోక్యతండాలో బావిలో దూకి మహిళ ఆత్మహత్య

### కాపాడేందుకు ప్రయత్నం చేసిన గిరిజనులు

**(కూసుమంచి-విజయం న్యూస్)**

కొడుకు పెడుతున్న ఇబ్బందులు తట్టుకోలేక ఓ తల్లి నిండు ప్రాణాన్ని బలిచ్చింది.. కుమారుడు తాగుడికి బానిసై ఇతర ఇబ్బందులకు గురిచేస్తుండటంతో తట్టుకోలేని ఆ తల్లి బావిలో దూకి ఆత్మహత్య చేసుకున్న సంఘటన గురువారం కోక్యతండాలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కూసుమంచి మండలంలోని కోక్యతండా కు చెందిన బానోతు శాంతమ్మ(40) కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తుంది. ఆమెకు ఇద్దరు కుమార్తెలు, ఇద్దరు కుమారులు ఉన్నారు.. కుమార్తేలకు వివాహం చేయగా, ఇద్దరు కుమారులు ఉన్నారు. అందులో ఓ కుమారుడు మద్యానికి బానిసై తండ్రి, కుమారుడు రోజు గొడవ పడటం మానసికంగా వేదించడం లాంటి పనులు చేస్తున్నారు. ఈ పంచాయతీని భరించలేని శాంతమ్మ గురువారం సాయంత్రం ఇంటి సమీపంలో ఉన్న బావిలో దూకి ఆత్మహత్య చేసుకుంది. ఆమె దూకంగానే గ్రామస్థులు కాపాడేందుకు ప్రయత్నం చేసిన ఫలితం లేకపోయింది. ఆమెను ఒడ్డుకు తీసుకొచ్చేసమయానికి ఆమె చనిపోయి ఉంది. దీంతో తండా వాసులు ఆగ్రహించి తమ కుమారుడిపై దాడి చేశారు. అనంతరం పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని శవపరీక్ష నిమిత్తం ఖమ్మం ప్రభుత్వాసుపత్రికి తరలించి, ఆమె చావుకు కారకులైన కుమారుడ్ని పోలీసులు అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## సింగరేణి ఆధ్వర్యంలో నోట్ బుక్స్ వితరణ

**(సత్తుపల్లి- విజయం న్యూస్):**

మండల పరిధిలోని కిష్టారం గ్రామంలో గల ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల విద్యార్థిని విద్యార్థులకు ప్రధానోపాధ్యాయులు కొండా ప్రభుదాసు అభ్యర్థన మేరకు రాబోయే అకాడమిక్ ఇయర్ కు ముందస్తుగా కిష్టారం ఓసి పీవో నరసింహారావు నోట్ బుక్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు ఉడతనేని అప్పారావు మరియు పానెం ఈశ్వర్ పాల్గొని అన్ని విధాల ఉనికిని కోల్పోయిన కిష్టారం గ్రామాన్ని సింగరేణి సంస్థ దత్తత తీసుకొని నాణ్యమైన విద్య మరియు ఉపాధిని అందజేయాలని విన్నవించారు. వినతిని స్వీకరించిన పిఓ నరసింహారావు ఈ విషయంపై ఉన్నతాధికారులతో సమీక్షించి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సింగరేణి వెల్ఫేర్ ఆఫీసర్ విజయ్ సందీప్ , అధ్యాపకులు బోళ్ళ.కుమారి, రామకృష్ణ విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.



# పురపాలక సంఘం ఆదాయం పెంపొందించే దిశగా ప్రణాళికలు రూపొందించాలి

**(సత్తుపల్లి - విజయం న్యూస్):**



పురపాలక సంఘం ఆదాయ వనరులను పెంపొందించే దిశగా ప్రణాళిక బద్దంగా చర్యలు చేపట్టి మున్సిపాలిటీలో ప్రత్యేక మార్పులు తీసుకురావాలని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ అన్నారు. సత్తుపల్లి పురపాలక సంఘం కార్యాలయంలో మున్సిపల్ చైర్మన్ మహేష్, సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకటవీరయ్య ఆధ్యక్షతన గురువారం జరిగిన ప్రత్యేక బడ్జెట్ సమావేశంలో జిల్లా కలెక్టర్ పాల్గొని 2023%--%24 ఆర్ధిక సంవత్సరపు బడ్జెట్ రూ.77కోట్ల 20 లక్షలతో రూపొందించిన అంచనాలు ఆమోదించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, రాబోయో ఆర్థిక సంవత్సరంలో ఇంకా నిధులను సమకూర్చుకొని మరింత అభివృద్ధి చెందాలన్నారు,. గత సంవత్సరం నూతనంగా నిర్మించుకున్న మున్సిపల్ భవనంలో గత మున్సిపల్ బడ్జెట్ సమావేశానికి రావడం జరిగిందని, ఇప్పుడు కూడా మున్సిపల్ భవనము నిర్వహణ చాలా చక్కగ నిర్వహించుకోవడం పట్ల అధికారులను కలెక్టర్ అభినందించారు. ఇంతకు ముందు శానిటేషన్ వర్కర్ల వేతనాలు తక్కువగా ఉండేవని 15 వేలకు పెంచడం జరిగిందని, శానిటరీ వర్కర్లు మంచిగా పనిచేసి పట్టణాన్ని పరిశుభంగా ఉంచడం వల్ల ప్రజలకు మంచి వాతావరణం అందించినట్లయితే పాలక వర్గానికి మంచి పేరు వస్తుందని వారి సేవలను గుర్తించి ప్రభుత్వం వారికి కనీస వేతనం పెంచడం జరిగిందని, ప్రతి నెలా వేతనాలు ఇచ్చేందుకు మున్సిపల్ నిదులను నుండి మొదటగా వేతనాల చెల్లింపులు చేసేందుకు ప్రాధన్యత ఇవ్వడం జరిగిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం గ్రాంట్స్ రూపంలో 60 కోట్లను కేటాయించడం జరిగిందని, ఈ సంవత్సరంలో అభివద్ధి పనులను చేపట్టి పూర్తి చేసుకోవాలన్నారు. సంవత్సరంలో సత్తుపల్లి పట్టణం రూపు రేఖలు మారిపోతాయన్నారు, బడ్జెట్ కేటాయింపులో 10 శాతం తప్పనిసరిగా గ్రీనరీ కొరకు వినియోగించాలని, గృహా, వాణిజ్య సముదాయాలన్నింటిని గుర్తించి పన్నుల వసూళ్ళను పకడ్బందీగా నిర్వహించి ఆదాయ వనరులను పెంపొందించుకోవాలని, భవన నిర్మాణాలకు అనుమతులు తప్పనిసరిగా ఉండాలని, పట్టణ ప్రజల అవసరాలకనుగుణంగా పనులను ప్రాధాన్యతా క్రమంలో పూర్తి చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. సత్తుపల్లి శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య మాట్లాడుతూ, సత్తుపల్లి పురపాలక సంఘం చేపట్టిన ప్రత్యేక ప్రణాళికతో పట్టణం అభివృద్ధి చెందిందన్నారు. సత్తుపల్లి మున్సిపాలిటీకి మన రాష్ట్ర ముఖ్యమంత్రివర్యుల చొరవతో ఎక్కువ నిధులు సమకూర్చుకొని పట్టణాన్ని అభివృద్ధిపరచుకోవడం జరిగిందన్నారు. వెజ్ నాన్ వెజ్ మార్కెట్‌ను నిర్మాణం చేసుకోవడం జరుగుతుందన్నారు. సత్తుపల్లి పట్టణంలో అర్బన్ పార్కును కూడా ఏర్పాటు చేసుకొని పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానన్నారు. అనంతరం సత్తుపల్లి పట్టణంలో ఉన్న వెశ్యకాంతంల చెరువును ట్యాంక్‌బండ్‌గా తీర్చిదిద్దాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ మహేష్, వైస్ చైర్మన్ సుజలారాణి, గ్రంథాలయ సంస్థ చైర్మన్ ఉమామహేశ్వరరావు, కమీషనర్ సుజాత, వార్డు కౌన్సిలర్లు, తదితరులు సమావేశంలో పాల్గొన్నారు...



# సాగర్ నీటిని పంటలు చేతికి వచ్చే వరకు సరఫరా చేయాలి

## బిజెపి మండల అధ్యక్షుడు వెంకటరామారావు

**తల్లాడ మార్చి 09 (విజయం న్యూస్)**

ఖమ్మం జిల్లా కలెక్టర్ తల్లాడ మండలంలో పర్యటనలో భాగంగా తల్లాడ వచ్చిన సందర్భంగా రైతులతో కలసి భాజపా నాయకులు ఆపతి వెంకట రామారావు, జిల్లా కిసాన్ మోర్చా కార్యదర్శి నరుకుల్ల వెంకటేశ్వర్లు జిల్లా కలెక్టర్ గౌతమ్ కి రైతు సమస్యలపై వినతి పత్రం సమర్పించారు,తల్లాడ పరిధిలో ఉన్న సిరిపురం మేజర్ ఎన్ ఎస్పీ కాలువ క్రింద సాగు చేసి కుంటున్నటువంటి అన్నారుగూడెం, గోపాలపేట, బిల్లుపాడు, అంజనాపురం, తెలగవరం, మంగాపురం, మల్లారం గ్రామాలలోని వరి, మొక్కజొన్న, పెసర పంటలను సాగు చేశారని వాటికి నీరు సరిగా అందక ఎండుతున్నాయని, పొలాలకు సరిపడ నీటిని అందించాలని, ప్రస్తుతం కాలువకు సరిపడినంత నీరు రావడం లేదని, వారబందీ విధానం వలన నీరు సరిగా రాక పంటలు ఎండుతున్నాయని ఈ విధానాన్ని ఎత్తివేసి రెగ్యులర్గా నీటిని విడుదల చేయాలని,కాలువలో చెట్లు పెరిగి చిట్ట డవిని తలపించే రీతిలో ఉన్నాయని తక్షణమే కాలువలో పెరిగినటువంటి చెట్లను పూడికను తొలగించి నీటి సరఫరాను పెంచినట్లయితే చివరి భూములవరకు నీరు అందుతాయని,మే నెల మొదటి వారం వరకు నీటిని ఇచ్చినట్లయితే పంటలు చేతికందుతాయని పంటలు చేతికి వచ్చేవరకు నేటి సరఫరాను ఇవ్వాలని కలెక్టర్ నీ కోరారు.

# మండలంలో విస్తృతంగా పర్యటించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు




## వివాహ శుభకార్యాలకు హాజరు

**కారేపల్లి మార్చి9 (విజయం న్యూస్):**

మండలంలోని పలు గ్రామాల్లో వివాహ శుభకార్యాలకు హజరైన బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్దబోయిన ఉమాశంకర్, ఎంపీపీ మాలోత్ శకుంతల, వైస్ ఎంపీపీ రావూరి శ్రీనివాసరావు. గురువారం ఎర్రబోడు గ్రామ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు కడియాల రాజు అన్న కడియాల రాధాకృష్ణ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులు శ్రీలత, సతీష్ లను, గాదేపాడు గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు దాచేపల్లి క్రిష్ణ రెడ్డి తమ్ముడు మోహన్ రెడ్డి కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులు శిరీష, నరేష్‌లను, ఉసిరికాయలపల్లి బిఆర్ఎస్ పార్టీ నాయకుడు రెడ్డబోయిన జగ్గయ్య కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులు అనూష, రాజు లను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ దుగ్గినేని శ్రీనివాస్, వైస్ చైర్మన్ ధారవత్ మంగిలాల్, మండల నాయకులు ముత్యాల సత్యనారాయణ, బత్తుల శ్రీనివాస్, అజ్మీర వీరన్న, నర్సింగ్ శ్రీనివాస్, అడపా పుల్లారావు, ధరవత్ బద్దులాల్, ఎంపీటీసీ మూడ్ జ్యోతి, సర్పంచ్ లు భూక్య రంగారావు, మాలోత్ కిషోర్, బాణోత్ కుమార్, కురసం సత్యనారాయణ, కెలోత్ స్వప్న, బాణోత్ బన్సీలాల్, సొసైటీ డైరెక్టర్ లు తోటకూరి రాంబాబు, అడ్డగోడ ఐలయ్య, దేగల ఉపేందర్, మర్సకట్ల రోశయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ వాంకుడొత్ నరేష్, మండల యూత్ అధ్యక్షుడు ఎర్రబెల్లి రఘు, మండల సోషల్ మీడియా కన్వీనర్ భూక్య రాంకిషోర్ నాయక్, మండల యూత్ ప్రధాన కార్యదర్శి బాణోత్ కోటి, గ్రామశాఖ అధ్యక్షులు నాగండ్ల సీతయ్య, బాణోత్ భాస్కర్ నాయక్, నాలబాల మల్లయ్య, జాల సాంబ లు పాల్గొన్నారు.



# దేగల స్వామికి నివాళులర్పించిన డిసిసిబి డైరెక్టర్, ఎంపీపీ

**తల్లాడ మార్చి 09 (విజయం న్యూస్)**

తల్లాడ గ్రామంలో శివాలయం బజారులోని ఇటీవలే దేగల స్వామి గురువారం వారి స్వగృహం నందు నిర్వహించిన దిశ దిన కర్మ కార్యక్రమంలో డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్,ఎంపీపీ దొడ్డా శ్రీనివాసరావు పాల్గొని చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో వెంకట్ లాలు, యాదవ సంఘ నాయకులు దేగల సురేష్, గణేష్, రాంబాబు, పంపాద్రి, చిర్ర లింగయ్య, పాపా రావు, వాకధాని రామకృష్ణ, చల్లా వెంకటేశ్వర్లు, కొండల్రావు, వెంకటేశ్వర్లు, గోవిందరావు, అభి, సతీష్ పాల్గొన్నారు.

# అర్హులైన వారికి దళిత బంధు

## - దళారులను నమ్మి మోసపోవద్దు

## - ఎంపీడీఓ చంద్రశేఖర్

**కారేపల్లి, మార్చి 9(విజయం న్యూస్)**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా దళితుల అభివృద్ధి కోసం చేపట్టిన రెండవ విడత దళిత బంధు పథకంపై దళారులను నమ్మి మోసపోవద్దు సింగరేణి మండలం ఎంపీడీవో ఎం చంద్రశేఖర్ అన్నారు. గురువారం కారేపల్లి లోని ఎంపీడీవో కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశంలో ఎంపీడీవో మాట్లాడుతూ దళిత బంధుపై రకరకాల కథనాలు వెలువడుతున్న నేపథ్యంలో జిల్లా



కలెక్టర్ రెండో విడత దళిత బంధు పథకం పై ఉన్న అపోహలను తొలగించేందుకు మండల ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలని ఆదేశించారన్నారు. రెండో విడత దళిత బంధు ఇప్పిస్తామంటు గ్రామాల్లో కొందరు దళారుల అవతారం ఎత్తి డబ్బులు దండుకుంటున్నట్టు వినిపిస్తున్నాయన్నారు. ఇటువంటి వాటిపట్ల ప్రజల అప్రమత్తంగా ఉండాలన్నారు. దళారుల నుంచి రక్షించేందుకు మండలంలోని గ్రామాలలో దళిత వాడలలో స్వయంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి వీటి యొక్క విధి విధానాలను వివరించనున్నట్లు తెలిపారు. ఇప్పటికే పంచాయతీ కార్యదర్శులకు దళిత బంధు పథకంపై అవగాహన కల్పించాలని ఆదేశాలు జారీ చేశానన్నారు. తాను సైతం వ్యక్తిగతంగా లబ్ధిదారుల యూనిట్లను పర్యవేక్షిస్తున్నట్లు పేర్కొన్నారు.

# రైతులందరు శాస్త్రీయ పద్ధతిలో వ్యవసాయం చేయండి

## - బ్యాక్టీరియాను తరిమికొట్టాలంటే జాగ్రత్తలు తీసుకోవాలి

## - వరి పంటల్లో క్షేత్రస్థాయిలో పరిశీలించిన ఏవో కూసుమంచి

('కూసుమంచి-విజయం న్యూస్)

రైతులందరు తప్పకుండా పంటల సాగును శాస్త్రీయ పద్ధతిలో కొనసాగించాలని, బ్యాక్టీరియాను తరిమికొటా ్టలంటే కచ్చితంగా జాగ్రత్తలు తీసుకోవాలని మండల వ్యవసాయశాఖాధికారిణి రామడుగు వాణి అన్నారు. కూసుమంచి మండలంలోని భగత్ వీడు, సోమల తండా గ్రామాలలో వరి పొలాలను మండల వ్యవసాయ అధికారి రామడుగు వాణి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వరిలో ఉల్లి కోడు, అగ్గి తెగులు బ్యాక్టీరియా ఎండాకు తెగులును గమనించడం జరిగిందని తెలియజేశారు. ప్రస్తుతం వరిలో బ్యాక్టీరియా ఎండాకు తెగులును గమనించడం జరిగిందని, ఈ తెగులు ఆశించిన వరి పైరు ఆకులు అంచుల వెంబడి పసుపు రంగులో వంకర టింకర గీతల మాదిరిగా ఏర్పడి పైనుండి కిందకు ఎండిపోతాయని అన్నారు. ఈ తెగులు నివారణకు కాపర్ ఆక్సీ క్లోరైడ్ 3 గ్రాములు మరియు ప్లాంటమైసిన్ 0.4 గ్రాములు లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలని సూచించారు. అదేవిధంగా ఉల్లికోడు కూడా గమనించటం జరిగిందని తెలిపారు. దీని నివారణకు ఫిప్రోనిల్ మందు లీటర్ నీటికి రెండు మిల్లీలీటర్ చొప్పున కలిపి పిచికారి చేయాలని సూచించారు. వరిలో అగ్గి తెగులు నివారణకు వరి పొలంలో మరియు గట్ల మీద ఉన్న కలుపు మొక్కలను తీసివేయాలని సూచించారు. ప్రారంభ దశలో నివారించనట్లయితే తదుపరి దశలో మెడ విరుపు ఆశించి తీవ్ర నష్టం కలిగిస్తుందని తెలియజేశారు. ఈ తెగులు నివారణకు కార్బెండజిమ్ మందును ఎకరానికి 100 గ్రాములు చొప్పున లేదా



ట్రైసైక్లజోల్ 75శాతం ఎస్పీ ఎకరానికి 200 గ్రాములను పిచికారి చేయడం వల్ల నివారించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారి సాయిరాం, రైతులు పాల్గొన్నారు



## నూతన వధూవరులను ఆశీర్వదించిన ఎంపీపీ శ్రీనివాస్ నాయక్

(కూసుమంచి-విజయం న్యూస్)

కూసుమంచి మండలంలోని ఈశ్వర మాదారం గ్రామంలో మోదుగు నరేష్ జ్యోతిర్మయి నూతన దంపతులను ఆశీర్వదించిన కూసుమంచి ఎంపీపీ శ్రీనివాస్ నాయక్, సొసైటీ చైర్మన్ వాసంశెట్టి వెంకటేశ్వర్లు, స్థానిక ఎంపిటిసి మోదుగు వీరభద్రం, ఎంపీపీ బోడ మంగీలాల్ నాయక్, టీఆర్ఎస్ మండల పార్టీ మాజీ అధ్యక్షులు చాట్ల పరశురాం, రాజుపేట బజార్ సర్పంచ్ మండల్ వెంకటేశ్వర్లు, ఉప సర్పంచ్ వీరయ్య శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## హత్ సే హత్ యాత్రను సక్సెస్ చేయాలి

### - మండల అధ్యక్షులకు దిశా నిర్దేశం చేసిన జిల్లా అధ్యక్షులు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

హత్ సే హత్ జోడో అభియాన్ యాత్రను అన్ని మండలాల్లో నిర్వహించి ఆ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ల దుర్గాప్రసాద్ ఆదేశించారు. గురువారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో పిసిసి సభ్యుల, బ్లాక్, మండల,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులతో సమీక్షా సమావేశం నిర్వహించి హత్ సే హత్ కార్యక్ర మంపై సమీక్షా నిర్వహించారు. జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు మొక్కా శేఖర్ గౌడ్ అధ్యక్షతన జరిగిన కిసాన్ సెల్ మండల అధ్యక్షుల,జిల్లా కార్యవర్గ సమావేశానికి,జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు బొడ్డు బొందయ్య అధ్యక్షతన జరిగిన మండల అధ్యక్షులు, కార్యవర్గ సభ్యులతో జరిగిన సమావేశానికి, బీసీ సెల్ అధ్యక్షులు పుచ్చకాయల వీరభద్రం అధ్యక్షతన జరిగిన మండల అధ్యక్షుల,కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ మాట్లాడుతూ ఏఐసీసీ ఆదేశానుసారం,టీపీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి, సీఎల్పీ నేత భట్టి విక్రమార్క మల్లు పిలుపు మేరకు రాహుల్ గాంధీ చేసిన భారత్ జోడో పాదయాత్ర విజయవంతం అయినది జోడో యాత్రకు సంఘీభావంగా జరుగుతున్న హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ను రెండు(2)నెలల పాటు ప్రతి గడపకు వెళ్లి రాహుల్ గాంధీ సందేశాన్ని ప్రతి ఒక్కరికి వివరిస్తూ రాబోయే రోజులలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి వచ్చిన తర్వాత తీయుసుకొనే నిర్ణయాలను వివరిస్తూ,కేంద్ర %ద% రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలను ఎండగడుతూ ప్రతి ఒక్కరికి తెలియజేస్తున్న లిహాత్ సే హాత్ జోడో పాదయాత్ర కార్యక్రమాన్ని విరివిగా చేయాలని,ఇప్పటివరకు అన్ని మండలాలలో హాత్ సే హాత్ జోడో పాదయాత్ర ఎన్ని గ్రామాలలో జరిగింది మండల కాంగ్రెస్ అధ్యక్షుల ద్వారా తెలిసికొని జరగని మిగతా గ్రామాలలో విరివిగా నిర్వహించాలని సూచించారు.

## బహిరంగా సభకు వెళ్ళిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు



(ఖమ్మం-విజయం న్యూస్)

హాథ్ సే హాథ్ జోడో యాత్రలో భాగంగా కరీంనగర్ లో నిర్వహించిన బహిరంగ సభకు వెళ్ళిన ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు..ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ,మధిర నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దొంతగాని నాగరాజు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఐద్దేగాని వీరబాబు,యూత్ కాంగ్రెస్ నాయకులు దొంతగాని సాయికృష్ణ ,నేల కొండపల్లి మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు చిన్నా నాయక్, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు బానోత్ నరేష్, లంజపల్లి వీర బాబు, దనావత్ హరి, ముదిగొండ మండల కాంగ్రెస్ నాయకులు వెంగలి వెంకటేష్, దొంతగాని నాగ రాజు,బుక్యా బాలాజీ, తోట ధనుష్ పాల్గొన్నారు.

## రఘునాథపాలెం ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా రెంటాల

(రఘునాథపాలెం-విజయంన్యూస్)



రఘునాథ పాలెం మండల ఎస్సీ సెల్ కాంగ్రెస్ అధ్యక్షుడు గా రఘునాథ పాలెం గ్రామ మాజీ సర్పంచ్ రెంటాల ప్రసాద్ ను నియమిస్తూ ఖమ్మం జిల్లా పార్టీ ఉత్తర్వులు జారీ చేసింది. ఈ మేరకు నియామక పత్రాన్ని జిల్లా పార్టీ అధ్యక్షుడు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్, ఎస్సీ సెల్ జిల్లా అధ్యక్షులు బొడ్డు బొందయ్య, ఖమ్మం నగర అధ్యక్షులు మహమ్మద్ జావెద్ లు ప్రసాద్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి మండల అధ్యక్షుడిగా నియమించిన పార్టీ అదిష్టానానికి, జిల్లా, నగర అధ్యక్షులకు, ఎస్సీసెల్ అధ్యక్షులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రఘునాథ పాలెం మండల నాయకులు భూక్యా బాలాజీ, రవి, ఇర్లాల కృష్ణ తదితరులు హాజరైయ్యారు.

## ఖమ్మంలో భారీగా సీఐల బదిలీలు

(ఖమ్మంప్రతినిధి-విజయంన్యూస్)

తెలంగాణ రాష్ట్రంలోని వరంగల్ జోన్ పరిధిలోని పలువురు సీఐలను బదిలీలు చేస్తూ నార్త్ జోన్ ఐజీ ఉత్తర్వులు జారీ చేశారు. మొత్తం 21మంది సీఐలను బదిలీ చేయగా, అందులో ముగ్గురు ఖమ్మం నగరం, ఒక్కరు ఖమ్మం రూరల్ కు చెందిన సీఐలను బదిలీ చేశారు. ఖమ్మం వన్ టౌన్ సీఐ గా పనిచేస్తున్న చిట్టిబాబును బదిలీ చేయగా, ఆయన స్థానంలో టి.స్వామిని నియమించారు. అలాగే ఖమ్మం త్రీ టౌన్ సీఐ గా పనిచేస్తున్న సర్వయ్యను బదిలీ చేయగా, ఆయన స్థానంలో బత్తుల సత్యనారాయణను నియమించారు. ఖమ్మం అర్బన్ సీఐ గా పనిచేస్తున్న రామక్రిష్ణను బదిలీ చేయగా, ఆయన స్థానంలో టి.శ్రీహరిని నియమించింది. అలాగే ఇటీవలే పెద్దఎత్తున ఆరోపణలు ఎదుర్కోంటున్న ఖమ్మం రూరల్ సీఐ గా శ్రీనివాస్ రావును ఐజీ బదిలీ చేయగా, ఆయన స్థానంలో రాజిరెడ్డిని నియమించారు. వారు అత్యవసరంగా బాధ్యతలు తీసుకోనున్నారు.



## చేగొమ్మలో అర్ధరాత్రి బైక్ దగ్ధం

### రాజకీయ కోణంలో జరిగిందంటున్న స్థానికులు

### వ్యక్తిగత కక్ష్యవల్లనే అంటు మరికొందరు ఆరోపణలు

### కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న పోలీసులు

(కూసుమంచి-విజయం న్యూస్)

కూసుమంచి మండలంలోని చేగొమ్మ గ్రామంలో అర్ధరాత్రి ఓ వ్యక్తికి చెందిన మోటార్ సైకిల్ ను కొంత మంది నిప్పంటించి దగ్ధం చేశారు. ఈ సంఘటన గురువారం చోటు చేసుకుంది. చేగొమ్మ గ్రామానికి చెందిన రాచకొండ శేఖర్ అనే వ్యక్తి బైక్ ను పెట్రోల్ పోసి దుండగులు తగలబెట్టారు. రాజకీయ కోణంలో నే తమ బైక్ ను దగ్ధం చేసారని బాధితుల శేఖర్ కుటుంభ సభ్యుల ఆవేదనవ్యక్తం చేస్తుండగా, ఇటీవల తుమ్మల నాగేశ్వరావు కు అనుకూలంగా ఉండటంతో నే కక్ష సాధింపులకు పాల్పడుతున్నరని తుమ్మల వర్గీయులు ఆరోపిస్తున్నారు. అయితే మోటార్ సైకిల్ దగ్ధం విషయం తెలుసుకున్న కూసుమంచి పోలీసులు సంఘటన స్థలానికి చేరుకుని పరిశీలించారు. అనంతరం కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.